

వెంకటగిరిలో బైక్ ర్యాలీ


నాయుడుపేటలో సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నేతలు

నాలుగేళ్ల సంబరం

నాయుడుపేటటౌన్/వెంకటగిరి/గూడూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకోవడంతో ఆ పార్టీ నాయకులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. నాయుడుపేటలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వెంకటగిరిలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గూడూరులో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో సంక్షేమ పథకాల అమల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేరుస్తూ 30 లక్షలకుపైగా ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత జగనన్నదేనని కొనియాడారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

గూడూరు: స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ కళాశాలలో ఇటీవల నిర్వహించిన జాతీయ అంతర విశ్వ విద్యాలయాల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన 9 మంది డిగ్రీ విద్యార్థులకు సోమవారం ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాలు అందజేశారు. వాలీబాల్‌లో సుమన్, బాస్కెట్ బాల్‌లో మహేష్‌బాబు, ఫుట్‌బాల్‌లో సాయికుమార్, హ్యాండ్ బాల్‌లో మునిచంద్ర, క్రికెట్‌లో విజయ్‌కుమార్, బాల్ బాడ్మింటన్‌లో చంద్రశేఖర్, సాయికుమార్, కబడ్డీలో అరుణ్‌కుమార్, కీర్తన ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య


కారిజాత గ్రామంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం కారిజాత గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలో రోడ్డుకి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ఇళ్లపై వెళ్లే విద్యుత్ తీగలు తొలగించాలని, డ్రైన్లు, రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరారు. ప్రజల నుంచి వచ్చిన సమ్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. ఎంపీపీ కొలవి రఘురెడ్డి, సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ దొడ్ల సునీల్‌కుమార్‌రెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


వృద్ధురాలికి సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి

డక్కిలి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. డక్కిలి సచివాలయం పరిధిలోని కందలవారిపల్లి, ఎన్టీఆర్ కాలనీ, నరసనాయుడుపల్లి గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌లను అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ గోను రాజశేఖర్, డక్కిలి సొసైటీ అధ్యక్షుడు మాదిరెడ్డి దశరథరామిరెడ్డి, సర్పంచ్ వేమక్క, ఎంపీటీసీ వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

ఎన్‌డీసీసీబీ డైరక్టర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

కోట: వైఎస్సార్‌సీపీ నేత, ఎన్‌డీసీసీబీ డైరక్టర్ నరమాల వెంకటరమణయ్య మనవరాలు హర్షిత (21) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు విద్యానగర్‌లోని వారి నివాసానికి వెళ్లి హర్షిత మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఉత్తమ వలంటీర్లకు సత్కారం

రాపూరు/ఓజిలి: రాపూరు మండలం గోనుపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని 17 మంది వలంటీర్లను వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు రవీంద్రారెడ్డి సోమవారం సన్మానించారు. అలాగే ఓజిలి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రజనీకాంత్, జెడ్పీటీసీ సభ్యుడు గుంటమడుగు రవీంద్రరాజు వలంటీర్లను సత్కరించారు.